# పంచసాయకం



# పంచసాయకం

శ్రీధర శ్రీరామకృష్ణ

Like us on follow Face book / Mohan publications
google play android app / Mohan publications
**www.granthanidhi.com /**
***www.mohanpublications.com***
***e-books at :- www.kinige.com***

**VAATSAYANA KAAMASOOTRALU**

Sridhara Sriramakrishna

First Edition : June 2008

Printed at : Sri Vinayaka Offset Printers

Published by : Rushi Book House
14-11-14/1, Atchutaramaiah Street,
Hanumanpet, Vijayawada - 520003.
Ph : 0866 - 2579190

Price : Rs. **99-00**

# పంచసాయకం

## ప్రథమ సాయకం

**ఉపోద్ఘాత ప్రకరణమ్ :**

శ్లో॥ **రతి పరిమళ సింధుః కామినీ కేళిబంధు**
**ర్విహిత మదనమోదః సేవ్యమాన ప్రమోదః।**
**జయతి మకరకేతుర్మోహనస్యైకహేతు**
**ర్విరచిత బహుసేవః కామిభిః కామదేవ॥**

పంచసాయక రచయిత తన కావ్యము నిర్విఘ్నముగా సాగుటకు కామదేవుని ప్రార్థించుచున్నాడు.

కామదేవుడే రతి క్రీడానందసాగరుడు, కామ క్రీడా సమయమున స్త్రీలకు బంధువు, కామభావ సమయమున సమస్త జీవులకు ఆనందకారకుడు, మోహన స్వరూపుడైన మకర ధ్వజుడు, కాముక పురుషులు ఈయనను అనేక విధములుగా సేవింతురు.

శంకరుని క్రోధాగ్నికి భస్మమై అనంగుడైనాడు, రతీదేవి విలాపమును చూచిన ఈశ్వరుడే ఆయనను మరల పునరుజ్జీవితునిగావించెను.

శ్లో॥ **అస్తి ప్రత్యహమర్థితాపహరణః ప్రీత్యేకదీక్షా గురుః**
**శ్రీకంఠార్చన తత్పరోభువి చతుష్షష్టేః కలానాంనిధిః।**
**సంగీతామృత సత్ప్రమేయ రచనా చాతుర్య చింతామణిః**
**ప్రఖ్యాతః కవిశేఖరార్చితపదః శ్రీ జ్యోతిరీశః కృతీ॥**

ఈ గ్రంథ కర్త "కవిశేఖర" బిరుదుగలిగిన శ్రీ జ్యోతిరీశ్వరుడు. ప్రతిదినము యాచకుల కష్టములు తీర్చి వారిని ఆనంద పరచువాడు. శివపూజా దురంధరుడు, చతుఃషష్టి (64) కళలకు నిధి, అమృతము వంటి సంగీతము తెలిసిన చతుర వ్యక్తులకు చింతామణి మంత్రము వంటివాడు.

గ్రంథరచనకు పూర్వము గ్రంథకర్త తనకుగల అనేక విషయ పరిజ్ఞానము తెలియచేయుచున్నాడు.

శ్లో॥ **దృష్ట్వా మన్మథ తంత్రమీశ్వరకృతం వాత్స్యాయనీయం మతమ్**
**గోణీపుత్రక మూలదేవ భణితం వాభ్రవ్య వాక్యామృతమ్।**
**శ్రీ నందీశ్వర రంతిదేవ భణితం క్షేమేంద్ర విద్యాగమమం**

**తేనా కల్ప్యత పంచసాయక ఇతి ప్రీతి మదః కామినామ్॥**

ఇచ్చుట కవి కామశాస్త్రాచార్య పరంపరలో తనకు సహకరించిన గ్రంధములను చెప్పుచున్నాడు.

ఈశ్వరుడు, వాత్స్యాయనుడు, గౌరీపుత్రుడు, మూలదేవుడు, బాభ్రవ్యుడు, నందీశ్వరుడు, రంతిదేవుడు, క్షేమేంద్రుల మతమును పరిశీలించి రసికులకు ఆనందము కలిగించుటకు, వారికి అనురాగము కలిగించుటకు పంచసాయక రచన చేయు చున్నాను.

## అధజాతి - అధిసముద్దేశ ప్రకరణమ్

**తత్రనాయక లక్షణమ్ :**

శ్లో॥ **సాచారః కరుణామయః కృతమతి ర్ధాతావదాతాశయః**
**కామ్యః కామకలానిధిః సువచనః స్త్రీణాంమతౌ సున్దరః।**
**ఆఢ్యో నీతిపటుః శమీచకుతుకీశూరః కులీనోయువా**
**సంక్షేపాదిహ నాయకోనిగదితః సంగీత శిక్షాన్వితః॥**

కవిప్రధమముగా నాయకుని గుణ, లక్షణములను వివరించు చున్నాడు.

సదాచారుడు, దయగలవాడు, నిశ్చితాభిప్రాయముగలవాడు, కామ కళలు తెలిసినవాడు, దాతృత్వము, పవిత్రాశయముగలవాడు, మధురముగా మాటలాడు వాడు, స్త్రీల విషయములో సుందరుడు, కోర్కెలకనుగుణముగా ప్రవర్తించువాడు, ధనవంతుడు, నీతికుశలుడు, ఓర్పుగలిగినవాడు, కార్య దక్షుడు, యువకుడు, మంచి వంశమున జన్మించినవాడు, సంగీత శాస్త్రము తెలిసినవానిని నాయకునిగా చెప్పుదురు.

**పీఠమర్ధ లక్షణమ్ :**

శ్లో॥ **ఆచారే వినయేన యేచ సుకృతౌశౌర్యేచ తౌర్యత్రికే**
**శాస్త్రేకౌతుక శిల్పనాటక విధౌ నానా కళాకౌశలే।**
**ఊహానూహ సమస్తనర్మఘటనా భావేంగితేయః పటుః**
**మంత్రజ్ఞః స్థిరసౌహృదః సువచనః స్యాత్పీఠమర్ధః సదా॥**

సదాచారముగలవాడు, నీతివంతుడు, మృదువుగా మాటలాడువాడు, శాస్త్రములు తెలిసినవాడు, శిల్ప, నాటకాది కళాకుశలుడు, అనేక కళలు తెలిసినవాడు, నర్మగర్భముగా మాటలాడేవాడు, సహృదయుడు, సురూపిగా ఉండును.



పీఠమర్ధుడు నాయకునకు సహాయకునిగా ఉండును.

**పద్మినీ లక్షణమ్ :**

శ్లో॥ **సంపూర్ణేందు ముఖీ కురంగనయనా పీనస్తనీ దక్షిణా**
**మృద్వంగీ వికచారవిన్ద సురభిః శ్యామ్యాధ గౌరద్యుతిః।**
**అల్పాహార రతా విలాసకుశలా హంసస్వనా సద్గతి**
**ర్లజ్జాలుర్గురు దేవపూజన పరా స్యాన్నాయికా పద్మినీ॥**

నాయక సహాయకుల తరువాత నాయికలను గురించి చెప్పు చున్నాడు.

పద్మినీ జాతి స్త్రీముఖము, పున్నమచంద్రునివలె అందముగా ఉండును. లేడి కన్నుల వంటి కన్నులు, బలిసిన స్తనములు, దయాస్వభావ మము గలిగి యుండును. కమలము వలె మృదువైన, సుగంధయుతమైన అవయవములు గలిగి ఉండును. తెలుపులేక గౌరవర్ణము గలిగి కాంతి వంతముగా ఉండును. అల్పాహారము, సురతమునందు నేర్పు, హంస స్వనము, లజ్జా స్వభావము, దైవ, గురు భక్తి కలిగి ఉండును.

**చిత్రిణీ లక్షణమ్ :**

శ్లో॥ **శ్యామా పద్మముఖీ కురంగనయనా క్షామోదరీవత్సలా**
**సంగీతాగమ వేదినీ వరతనుస్తుంగస్తనీ శిల్పినీ,**
**బాహ్యేలాపరతామతంగ జగతి ర్మాద్యన్మయూర స్వనా**
**విజ్ఞేయా కవి శేఖరైః ప్రణయినీ చిత్రోపమా చిత్రిణీ॥**

చిత్రిణి నలుపు వర్ణము గలిగి ఉండును. కమలము వంటి ముఖము, లేడివలె చంచలమైన చూపులు గలిగి, స్నేహ భావముతో ఉండును. కృశించిన శరీరము, ఉత్తుంగ స్తనములు కలిగి ఉండును. శిల్పజ్ఞానము కలిగి, విద్యా విషయములను గురించి మాటలాడును. మదించిన నెమలి స్వనము వంటి స్వనము, మందగమనము కలిగి ప్రసన్న చిత్తముతో ఉండును. ప్రణయ కలహము నందు అభిరుచి గలిగి సురత సమయమున చిత్రమైన శబ్దములు చేయును.

**శంఖినీ లక్షణము :**

శ్లో॥ **తన్వంగీకుటిలేక్షణా లఘుకుచాభోగా మదావేక్షిణీ**
**ప్రాయోదీర్ఘ కచా స్వభావ పిశునా కష్టోపభోగ్యారతే।**

**పింగాక్షీణ గతిశ్చ ఘర్ఘర రవా రక్తాంబరాహ్లాదినీ**
**నానాస్థాన నఖప్రధాన రసికా సేయంమతా శంఖినీ॥**

సుందరమైన అవయవములు, చంచలమైన నేత్రములు, చిన్నవైన స్తనములు, కామ స్వభావము, దీర్ఘమైన కేశములు, దుష్ట స్వభావము, కష్టమైన రతి కలిగి ఉండును. ఈమెకు ఎఱ్ఱని వస్త్రములనిన మిక్కిలి ఇష్టము. సురత సమయమున ప్రియుని చేత అనేక చోట్ల నఖ క్షతములు చేయించుకొని ఆనందించును.

**హస్తినీ లక్షణము :**

శ్లో॥ **పీనస్స్వల్పతనుర్భృశం మృదుగతిః క్రూరా నమత్కం ధరా**
**స్తోకా పింగళ కుంతలా పృథుకుచా లజ్జావిహీనాననా।**
**బింబోష్టీ బహుభోజ్యా భోజనరుచిః కష్టైక సాధ్యారతేః**
**గౌరాంగీ కరిదాన గంధి మదన స్థానా మతా హస్తినీ॥**

స్థూలకాయము, బలసిన మెడ, మందగమనము, కఠిన స్వభావము, ఎఱ్ఱనైన (పింగళ వర్ణము) కేశములు, విశాలమైన స్తన మండలము, లజ్జా విహీనమైన ముఖము, ఎఱ్ఱని పెదవులు, అధిక భోజనము, రతిలో కష్ట సాధ్యము, తెల్లని శరీరము గలిగి, యోని ఏనుగు మదజలము వంటి వాసన వచ్చు దానిని హస్తిని అందురు.

**సురతోచిత తిథులు :**

శ్లో॥ **బ్రహ్మేస్యేందు శరాక్షి సంఖ్యాతిథయః ఖ్యాతానలిన్యారతే**
**పౌలస్త్యాస్తర సాష్టభాస్కర తిథౌ ప్రీతాభవేచ్చిత్రిణీ।**
**రుద్రానంగతురంగ శంభుతిథిభిః స్యాచ్ఛంకినీ మోదితా**
**శేషాః స్యుః సురతోత్సవేషు కరిణీ జాతేః స్త్రియాః ప్రీతయే॥**

పద్మిని చతుర్దశి, పూర్ణిమ, పంచమి, విదియ తిథులలో రతికి ఇష్టపడును. దశమి, షష్టి, అష్టమి, సప్తమి తిథులలో చిత్రిణి ప్రసన్నురాల గును. ఏకాదశి, త్రయోదశి, సప్తమి, చతుర్ధశి తిథులలో శంఖిని ప్రసన్నురా లగును. అమావాస్య, పాడ్యమి, తదియ, నవమి, ద్వాదశి తిథులలో హస్తినీ జాతి స్త్రీ సురతమునకు ఇష్టపడును.

తిథి – జాతి విశేషములు స్త్రీ సంభోగమునకు ఒకప్పుడు ఉపయో గించును. ఆమె రజోదర్శనమునకు, చంద్ర కళలకు పూర్తి సంబంధము గలదు.

## చంద్రకళాసముద్దేశ ప్రకరణం

**సామాన్యతః చంద్రకళాసముద్దేశము**

శ్లో॥ **అంగుష్టేచరణేచ గుల్ఫవలయే జానుద్వయే బాహుకే**
**నాభౌవక్షసి కక్షయోర్నిగదితా కంఠేకపోలాధరే।**
**నేత్రే కర్ణయుగే లలాటఫలకే మౌలౌచ వామభ్రువా**
**మూర్ధ్వాధశ్చలన క్రమేణ కథితాచంద్రకళాపక్షయోః॥**

సామాన్యముగా చంద్రకళా ప్రభావము స్త్రీ అంగ, ప్రత్యంగముల పైన, సమయ, స్థానములపైన ఉండును. శుక్ల పక్షమున తిథి క్రమముగా కామభావము స్త్రీ శరీరము నందు అంగ విశేషములపై ఆధారపడి ఉండును.

పాడ్యమి–బొటన వ్రేలు, విదియ–పాదములు, తదియ – బాహువులు, చవితి – పిక్కలు, పంచమి – నాభి, షష్టి – వక్షః స్థలము, సప్తమి – నడుము, అష్టమి–కంఠము, నవమి –మెడ, దశమి – పెదవులు, ఏకాదశి – నేత్రములు, ద్వాదశి – చెవులు, త్రయోదశి – శిరస్సు, పూర్ణిమ రోజున శేష భాగమునందు మన్మథుడు నివాసముండును. కృష్ణ పక్షమున శిరో భాగము నుండి కాలిబొటన వ్రేలి వరకు ఉండును. ప్రత్యేక తిథులలో ఇచ్చుట నచ్చుట లేడను సందేహము ఉండదు.

శ్లో॥ **సీమన్తేనయనేక ధరేచగలకే కక్షా తటే చూచుకే**
**నాభౌ శ్రోణి తటే మనోభవగృహే జంఝూతటే ఫిండకే।**
**గుల్ఫే పాదతలే తదంగులితలేఅం గుష్టేచ తిష్టత్యసౌ**
**వృద్ధిక్షీణతయా సమం శశికళా పక్షద్వయే యోషితామ్॥**

మన్మథుడు స్త్రీ సీమంత ప్రదేశములందు, నేత్రము లందు, నడుము, స్తన చూచుకములు, కంఠము, నాభి, యోని, నితంబము, పిక్కలు, పాదములు, కాలివ్రేళ్ళ అధోభాగము, బొటన వ్రేలి యందు ఉండును. తిథి విశేషములననుసరించి చంద్రకళల వృద్ధి క్షయములు ఉండును.

శ్లో॥ **మౌలౌకుంతల కర్షణం నయనయోరా చుంబనం గండయో**
**ర్దన్తేనాధర పీడనం హృదిహతిం ముష్ట్యాచ నాభౌశనైః।**
**కక్షా కంఠకపోల చూచుక యుగ శ్రేణి ఘదేయానఖాః**
**సీమన్తే లిఖనం నఖైరురసిజే పాదేచ సంవాహనమ్॥**

కామోద్దీపక హేతువులైన తిథులలో స్త్రీ అంగములలో విశేషమున్నది. పురుషుడు స్త్రీని కేశాకర్షణ, నేత్ర చుంబనము, కపాల చుంబనము,



అధర చుంబనము, మెల్లగా నాభిపై రుద్దుట చేయవలెను. తరువాత కటి, కంఠ, కపోల స్తనములపై నఖ, దంతక్షతములు చేయవలెను. సీమంత ప్రదేశమును వ్రేళ్ళతో నిమురుచు స్తనమర్ధన చేయవలెను.

శ్లో॥ **గుల్ఫే చుంబనమేవ జాను జఘనైః కుర్యాచ్ఛలీలాయితం**
**జంఘాంగుష్ఠ పదోరు గుల్ఫహననాదన్యోన్యతః కామినోః॥**
**ఇత్యేవంకథితోపదేశ కలానాదిన్దోః కలాదీపనం**
**కర్తవ్యం చతురైర్న విస్తర భయాదుక్తః ప్రపంచోఖిల॥**

పురుషుడు యోని వద్ద లింగముతో మర్దన చేయవలెను. ఈ విధముగా చేసిన స్త్రీలో కామభావము కలుగును. ఇరువురు జంఘ, అంగుష్టము (బోటన వ్రేలు) పాదములను తాకుచుండిన కామభావము కలుగును. కామభావము కలిగించుటకు పురుషుడు యోనిపై మర్ధన చేయ వలెను. లేక తిధులను తెలుసుకొని ఆయా అంగములను తాకుట, ముద్దుపెట్టుకొనుట, మర్దించుట చేయవలెను.

## పద్మినీ చంద్రకళాసముద్దేశము

శ్లో॥ **గాఢా లింగన పూర్వకం కరరుహై రాలిఖ్య జంఘాస్థలీ**
**దత్వా  సూక్ష్మనఖాన్నితంబఫలకే పార్శ్వేచ పృష్ఠోధరే।**
**సీత్కారధ్వని జాగరూక పులకామధ్యే దినే పద్మినీ**
**మిత్థం చంద్రకలా విదః స్వవశతాం కామంనయేయుః స్త్రియమ్॥**

చంద్రకళలు తెలిసినవాడు పూర్ణిమ, విదియ, చవితి, పంచమి తిధులలో పద్మినీ జాతి స్త్రీని వశము చేసుకొనవలెను. గాఢా లింగనము చేసి ప్రక్క భాగము, పిరుదులపై నఖక్షతములు చేయవలెను. ఈ క్రియలు పాడ్యమి రోజున రోమాంచము గలిగించును. అప్పుడు పద్మినీ జాతి స్త్రీ తనకు తానుగా కోరివచ్చును.

శ్లో॥ **ఆచుంబ్యాధర పల్లవం స్తనముఖే నేత్రాలకే పార్శ్వయో**
**ర్మధ్యాన్తే జఘనే కపోలఫలలే కృత్వానఖాలేఖనమ్।**
**కుర్వన్తోనఖరైః పాదాంబుజయుగం ఖిన్నం కురంగీ దృశం**
**సంసేవ్యానిరతం ప్రవృద్ధ మదనాం కుర్యుర్ద్వితీయాదినే॥**

పద్మినీ జాతి స్త్రీని ముందుగా అధర చుంబనము చేసి, స్తన, నేత్ర, లలాట, శిరస్సు పిరుదుల పైన నఖక్షతములు చేయవలెను. ఆమె

పాదములను నఖములతో లేడి వలె గీరవలెను. ఆమెలో కామభావము కలుగునంతవరకు ఈ క్రియలు చేయవలెను.

శ్లో॥ **శ్లిష్ట్వాగాఢతరం నిపీతుద్య కుంపీత్వా దంతచ్ఛదం**
**కట్యూరు కరంక్షతం భుజలతామూలే విశేషాత్పునః।**
**మయూరాంఘ్రికదర్దురచ్ఛురితక ప్రాయాన్నఖాన్నాదరా**
**దద్యుర్బాహ్యరతోపచార చతురాః ప్రాయః చతుర్థీం తిథౌ॥**

పద్మినీ జాతి స్త్రీకి చవితిరోజున చేయవలసిన బాహ్యరతములను చెప్పుచున్నాడు. గాఢాలింగనము చేసి, స్తనములను మర్దించి, అధరపానము చేసి దంతక్షతము చేయవలెను. తరువాత కటి, ఊరువులు (తొడలు) భుజములపైన నఖక్షతములు చేయువలెను. ఈ నఖక్షతములు అర్ధచంద్రాకారముగా ఉండవలెను. అర్ధచంద్రాకార నఖక్షతములు రోమాంచమును, కామభావమును గలిగించును. కపోల, అధర, స్తనములపై చేసిన నఖక్షతములు సంభోగ సంకేతితమును సూచించును. ఈ విధముగా ఆమె కామ ప్రేరిత అగును.

శ్లో॥ **బింబోష్టం పరిచుంబ్య దక్షిణ కరేణాకృష్య కేశోచ్ఛయం**
**స్వచ్ఛందేన విమర్ద్య చూచుకయుగం చుంబన్ స్త్రియంభావయేత్।**
**ఆకృష్యన్కరజైః సఖేలపులకంభూ యోని తంబస్థలీం**
**పంచమ్యాం ద్రవతాం నయేత్కమలినీ మిత్యాహవాత్స్యాయనః॥**

పంచమి తిథి రోజున పద్మినీ జాతి స్త్రీ ద్రవించు ఉపాయము చెప్పుచున్నాడు. రసికుడు ఆమె పెదవులను చుంబించి, కుడి చేతితో జడను పట్టుకొనవలెను. అప్పుడామె స్తనములను గూడ చుంబించవలెను. నఖక్షతములు చేయుచు ఆమెను పులకింప చేయవలెను. ఈ చేష్టలకు ఆమె ద్రవించునని వాత్స్యాయనుడు చెప్పెను.

## చిత్రిణీ చంద్రకళా సముద్దేశము

శ్లో॥ **చుంబిత్వాలకమున్మదః కరరుహైరాలిఖ్య వక్షోజకం**
**శ్రోణీపృష్ట భుజాది కర్ణ జఘనస్త నోరు యుగ్మస్థలీమ్।**
**పాణిభ్యాముపగృహ్యా నమ్రమధమనీం కాన్తోదశమ్యాం తిథౌ**
**కందర్పం ప్రతిబోధ్య చంద్రకలయా కుర్యాన్నిజాచ్చిత్రిణీమ్॥**

దశమి, షష్టి, అష్టమి, సప్తమి తిధులలో చిత్రణిలో కామము ఎక్కువగా ఉండును.



ఆమె ముంగురులను చుంబించి స్తనములపై నఖక్షతములు చేయవలెను. తరువాత పిరుదులు, భుజములు, చెవులు, పిక్కలు, తొడలను మర్దించవలెను. దశమి రోజున చేతులతో పట్టుకొని కామోద్రేకము కలిగించవలెను. ఈ విధముగా చేసి ఆమెలో కామమును కలగించవలెను.

శ్లో॥ **శ్లిష్ట్వాకంధర కందలీం భుజలతా పాశేన గాఢంపునః**
**పాయం పాయమజస్ర ముతృలదృశాం వక్త్రారవిందా సవమ్।**
**నాభికంఠనితంబచింబవలన వ్యాపార పారంగతైః**
**షష్ట్యాంచంద్రకలా కలా పనిపుణైర్ద్వేయానఖైస్సర్వతః॥**

చిత్రిణీ జాతి స్త్రీని షష్టిరోజున గాఢా లింగనము చేసి అధరపానము చేయవలెను. నాభి, నితంబము మొదలగు అవయములపై నఖక్షతములతో బాహ్యరతము చేయవలెను. ఈ విధముగా చేసిన చిత్రిణీ స్త్రీ ద్రవించును. నేర్పరియైన వాడు షష్టిరోజున శరీరమంతటా నఖక్షతములు చేయవలెను.

శ్లో॥ **గ్రీవాయాం పరిరభ్య గాఢమస కృనాంభిం నఖైరాలిఖే**
**ద్దన్తౌష్టేన నిపేడయేత్కుచ తటీం కంఠేమనాక్ తాడయేత్।**
**సానన్దం స్మరమందిరే కరికర క్రీడాయితం కుర్వతా**
**నేతవ్యా తరుణీ స్వకీయ వశతాంచండీ తిథౌకామినీ॥**

అష్టమి రోజున చిత్రిణిని వశపరచుకొనవలెను. ఆమె కంఠమును కౌగలించుకొని తరువాత నాభి ప్రదేశమున నఖక్షతములు చేయవలెను. తరువాత దంతక్షతములు, కుచమర్దన, మదన ప్రదేశ మర్దన చేయవలెను. ఆ తరువాత ఆమెతో ఏనుగు వలె క్రీడించవలెను.

శ్లో॥ **ఆలింగ్య ప్రసభం కపోలనయనే శ్రోణీశృతీశ్చుంబయే**
**స్థానేష్వేఘునఖ ప్రధానకుశలో దత్వానఖాన్నిర్దయమ్।**
**సన్దష్ట్వాధర పల్లవంకుచయుగచ్చాకృష్యకేశాన్ దృశో**
**రున్మేషంవిదధీత సీత్కృతి జుషోభానోస్తిథౌనాయకః॥**

సప్తమి రోజున చిత్రిణి స్త్రీని బలవంతముగా ఆలింగనము చేసుకొని కపోలములు, నేత్రములు, నితంబములను చుంబించవలెను. అంగములపై కఠినముగా నఖక్షతములు చేయవలెను. తరువాత అధర, స్తనములపై దంతక్షతములను కేశగ్రహణమును చేయవలెను. ఆమె సీత్కారము చేయుచుండగా ఆదివారము రోజున మెల్లగా ఆమె కన్నులు మూయవలెను.

**శంఖిని చంద్రకళా సముద్దేశము**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/PanchaSayakam**

* * *